# కార్మిక, కర్షకుల పక్షాన
# పోరాడేది కాంగ్రెస్

- కార్మిక, కర్షక, కష్టజీవులతోనే దేశం ముందుకు..
- టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ
- ఐఎన్‌టియూసీ ఆఫీస్ నందు జెండా ఆవిష్కరణ






**శామ్, మే01(కెరటం ప్రతినిధి)**
కార్మిక కర్షకుల పక్షాన పోరాడేది కాంగ్రెస్ పార్టీనే అని, కార్మిక, కర్షక, కష్టజీవులతోనే దేశం ముందుకెళ్తోందని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం పోస్టాఫీసు సెంటర్ నందు గల ఐఎన్‌టియూసీ ఆఫీస్ నందు మేడే సందర్భంగా ఐఎన్‌టియూసి నాయకులు ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ మహోత్సవానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఏడవల్లి కృష్ణ మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా కార్మిక, కర్షక, కష్టజీవులకు శుభాకాంక్షలు తెలిపారు. శ్రమ జీవుల చమట చుక్కలు రాలిస్తేనే అభివృద్ధి సధ్యమైనది మానవజాతి పురోగతి,కష్టం చేసే చేతుల మీదినుంచి కొనసాగుతూ వస్తుందని ఏడవల్లి తెలిపారు. వివిధ ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులతో పాటు వ్యవసాయదారిత భారత దేశంలో అధిక జనాభా భూమిని నమ్ముకుని బ్రతుకుతుందనీ పేర్కొన్నారు. రైతులుగా, కూలీలుగా, వ్యవసాయ అనుబంధ వృత్తి కులాలుగా తమ శ్రమను ధారపోస్తూ.. దేశ రాష్ట్ర అభివృద్ధిలో వారు భాగస్వామ్యులైనారునీ టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఏడవల్లి కృష్ణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, వైస్ ప్రెసిడెంట్ ఆల్బర్ట్, ఐఎన్‌టియూసి నాయకులు సునీల్, లక్ష్మీదేవిపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, కొత్తగూడెం పట్టణ మైనార్టీ నాయకులు అక్బర్, పట్టణ ఎస్టీ సెల్ నాయకులు భూక్యా శ్రీనివాస్, పాల్వంచ మండల నాయకులు కొండ వెంకన్న గౌడ్, చుంచుపల్లి మండల యూత్ నాయకులు శనగ లక్ష్మణ్, మొద్దు శ్రీనివాస్, పవన్, ఐఎన్‌టియూసి నాయకులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







## చుంచుపల్లి ఎంపీడీవోగా మంగమ్మ బాధ్యతలు
### అభినందనలు తెలిపిన ఆఫీసు సిబ్బంది

**శామ్, మే01(కెరటం ప్రతినిధి)**
చుంచుపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి ఆళ్లపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుండి బదిలీపై వేంచేసిన ఎమ్.మంగమ్మ నూతనంగా మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారినిగా సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ఆఫీసు సిబ్బంది మంగమ్మకు అభినం దనలు తెలిపి పూలబొకే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాధావత్ శాంతి, ఎంపీఓ గుంటి సత్యనారాయణ, సీనియర్ సహాయకులు ఎండి జానీ పాషా, జూనియర్ సహాయకులు ఎస్ కే రఫీ, పి. పావని, కృష్ణవేణి, కృష్ణవేణి కే.అంబికా దేవి, శ్రీమతి ఎస్ కే షాజహాన్ బేగం, ఏపీఓ రఘుపతి, ఈజీఎస్ ఈసీ నాగరాజు, పి.వెంకటేశ్వర్లు, ఎస్.జయ, బి.ఆనంద్ కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన సచివాలయం తెలంగాణ ప్రగతికి చిహ్నం
### బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి షేక్.అన్వర్



**శామ్, మే01(కెరటం ప్రతినిధి)**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతులమీదుగా ఆదివారం ప్రారంభమైన తెలంగాణ సచివాలయ భవనం రాష్ట్రంలో ఈ శతాబ్దపు అద్భుతమైన కట్టడమని... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి షేక్ అన్వర్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాటలతో వర్ణించలేని మహా అద్భుత పనితనంతో భవనం నిర్మాణం జరిగింది అన్నారు. సీఎం కేసీఆర్ దార్శనీకతకు ఈ భవనం నిలువెత్తు నిదర్శనం అన్నారు. కేంద్రం నిర్మిస్తున్న నూతన పార్లమెంట్ భవనం కంటే విశాలమైన ఈ భవనంలో అక్కడ కూడా లేని ఎన్నో ఆధ్యాత్మిక వసతులు ఉన్నట్లు తెలిపారు. ఇంతటి సువిశాలమైన మహోన్నత భావనాన్ని ఇంత తక్కువ వ్యవధిలో నిర్మించడం అన్నది సీఎం కేసీఆర్ ముందస్తు ప్రణాళికలకు నిరంతర పర్యవేక్షణకు నిదర్శనం అన్నారు. ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ ద్వారా గోల్డెన్ సర్టిఫికెట్ పొందిన మొదటి ఏకైక సచివాలయ భవనం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ సెక్రెటరీ భవనమని ఇంతటి అరుదైన గౌరవం దక్కడం మాన్య ముఖ్యమంత్రి కేసీఆర్ దార్శనీకతకు మరొక నిదర్శనం అన్నారు.

## ప్రపంచ ఆటిజం అవగాహన నెల

**హైదరాబాద్, మే01(కెరటం ప్రతినిధి)**
ఆటిజం అవగాహన నెల సందర్భాన్ని పురస్కరించుకుని, ఏఎస్‌డితో బాధపడుతున్న పిల్లల తల్లిదండ్రుల కోసం అపోలో హాస్పిటల్స్, హైదరాబాద్‌కు చెందిన పీడియాట్రిషియన్, ఎర్లీ ఇంటర్వెన్షనిస్ట్, పీడియాట్రిక్ న్యూరాలజిస్ట్, సైకియాట్రిస్ట్, పీడియాట్రిక్ డెంటిస్ట్‌లతో కూడిన వైద్య నిపుణుల బృందం ఆటిజం అవేర్‌నెస్ ప్రోగ్రామ్ 2023ను నిర్వహించింది. అటిజంతో బాధపడే పిల్లలను తీర్చిదిద్దేటప్పుడు తల్లిదండ్రులకు ఎదురయ్యే వివిధ సవాళ్లను ఎదుర్కోవడంలో నిపుణుల్కెన వైద్య బృందం విలువైన చిట్కాలను అందించింది. ప్రత్యేకమైన ఈ అవగాహన కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులకు వారి పిల్లలను ఇంటివద్ద సక్రమంగా పెంచడంలో అవసరమైన చిట్కాలను మరియు మార్గదర్శకాలను అందించింది. అపోలో హాస్పిటల్స్, హైదరాబాద్, మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్, డాక్టర్ రవీందర్ బాబు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వైద్య బృందంలో అపోలో హాస్పిటల్స్, డెవలప్‌మెంటల్ హెల్త్ క్లినిక్, హెచ్ఓడి, మరియు ఈ ప్రోగ్రామ్ ఆర్గనైజర్ మరియు మోడరేటర్ డాక్టర్ ఎ జగదీష్‌తో కలిపి డాక్టర్ పి.షర్మిల, డాక్టర్ భానుదీప్, డాక్టర్ కృష్ణ సాహితీ, డాక్టర్ మనీషాలు ఉన్నారు.

# ప్రశ్నించే గొంతుక ఎర్రజెండా

- ఎర్ర జెండా బలపడితేనే శ్రామికవర్గానికి మనుగడ
- కార్మిక చట్టాల పరిరక్షణ ఉద్యమ దినంగా 'మేడే' నిలవాలి
- ఆర్థిక బకాసురులకు కొమ్ముకాస్తున్న మోడీని గద్దె దించుదాం
- నాడు వ్యతిరేకించిన వారే 'మేడే'కు పిలుపునివ్వడం ఎర్రజెండా విజయం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు
- 217 కేంద్రాల్లో మేడే జెండాను ఆవిష్కరించిన నేతలు

**శామ్, మే01(కెరటం ప్రతినిధి)**

పేదల పక్షాన నిలబడి వారి హక్కు సాధనకై పాలకులను నిలదీసే బలమైన గొంతుక ఎర్ర జెండా అని, ఎర్ర జెండా ఎంత బలపడితే పేదలకు, శ్రామిక వర్గానికి సరైన న్యాయం జరుగుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పునరుద్ఘాటించారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం 137వ మేడేను కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆటో కార్మికులు, భవన నిర్మాణ, హమాలీ కార్మికుల అడ్డాలు, పంచాయతీ కార్యాలయాలు, మున్సిపల్, ఆర్టీసి, కార్మిక వాడలు, బస్తీలు, కార్మిక క్షేత్రాలు, పార్టీ కార్యాలయాలు తదితర 217 కేంద్రాల్లో అరుణపతాకాన్ని ఎగురవేసి చికాగో అమరవీరులకు నివాళులర్పించారు, వారి త్యాగాలను స్మరించుకున్నారు. పోస్టాఫీస్, ఎంజి రోడ్డులో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో



కూనంనేని మాట్లాడుతూ 1886లో అమెరికాలోని చికాగో నగరంలో ఎనిమిది గంటల పనివిధానంకోసం జరిగిన సమ్మె ఉద్యమంలో పాలకులు, యాజమాన్యం జరిపిన కాల్పుల్లో మరణించిన కార్మికుల రక్తంతో తడిసిందే ఈ ఎర్రజెండా అని పేర్కొన్నారు. వారి అమరత్వంతోనే ఎనిమిది గంటల పనివిధానంతోపాటు అనేక కార్మిక చట్టాలు, హక్కులు ఏర్పడ్డాయని, చికాగో అమరుల స్పూర్తితో భారతదేశంతోపాటు ప్రపంచ వ్యాప్తంగా జరిగిన ఉద్యమాలకు ఏలికలు దిగిరాక తప్పలేదన్నారు. బ్రిటీష్ రాజ్యంలో, ఆ తర్వాత స్వతంత్ర భారతంలో పాలకులతో పోరాడి, త్యాగాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను ఏకమొత్తంగా బిజెపి ప్రభుత్వం రద్దు చేస్తోందని, మేడే స్పూర్తిగా సాధించుకున్న ఎనిమిది గంటల పనిదినాన్ని, యూనియన్లు ఏర్పాటు చేసుకునే హక్కును, సమ్మె చేసే హక్కును కూడా హరించి యాజమాన్యాలకు కార్మికుల శక్తిని దోచిపెట్టే కుట్రలకు పాల్పడుతోందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చట్టసభల్లో ఉన్న మందబలంతో కార్మిక, ఉద్యోగ, ప్రజా, రైతు వ్యతిరేక చట్టాలను తీసుకువస్తూ గోసపెడుతోందని, పోరాడి సాధించుకున్న 29 చట్టాలను యజమానులకు అనుకూలంగా నాలుగు కోడులుగా మార్పు చేసిందని అన్నారు. మోసపూరిత కుట్రలు, కుతంత్రాలతో మోడీ ప్రభుత్వం పాలన సాగిస్తోందని, లాభాల్లో నడుస్తున్న సింగరేణి గనులు, రవాణా, టెలికాం, రైల్వే, బ్యాంకులు, ఎలసి, రక్షణ రంగం, ఇస్రో లాంటి తదితర ప్రభుత్వరంగ సంస్థలను కూడా ఆదాని, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు అప్పణంగా కారు చౌకగా బంగారు పళ్ళెంలో పెట్టి అందిస్తున్నారని విమర్శించారు. ప్రజలకోసం కాకుండా ఆర్థిక బకాసురులకు, ఆర్థిక నేరగాళ్ళగా మోడీ ప్రభుత్వం కొమ్ముకాస్తోందని విమర్శించారు. దేశ సంపద, కార్మిక చట్టాల పరిరక్షణ ఉద్యమ దినంగా దేశ వ్యాప్తంగా మేడేను జరుపుకుంటున్నామని తెలిపారు. కమ్యూనిస్టుల ఉద్యమాలను, ఎర్ర జెండాను నాడు వ్యతిరేకించిన వారే నేడు మేడేను జరపాలని పిలుపునివ్వడం ఎర్రజెండా విజయమని అన్నారు. ఎర్ర జెండా బలపడితేనే కార్మికులకు, ఉద్యోగులకు, ప్రజలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బందెల నర్సయ్య, వై.శ్రీనివాసరెడ్డి, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, గెద్దాడు నగేష్, కె.తర్నకుమారి, పోలమూరి శ్రీనివాస్, నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాచర్ల శ్రీనివాస్, పిడుగు శ్రీనివాస్, నేరెళ్ళ సమైక్య, అబ్బులు, పాషా, నూనావత్ గోవిందు, బానోతు గోవిందు, వనమా శ్రీలక్ష్మి, పి.సత్యనారాయణచారి, విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, పాటి మోహన్, కృష్ణ, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.




# శ్రమశక్తి అవార్డు అందుకున్న కాపుకృష్ణ

- కష్టానికి ఫలితం దక్కింది..
- అవార్డు రావటం నా బాధ్యతను మరింత పెంచింది.
- టీబీజీకేఏస్ 11 మెన్ కమిటీ సభ్యులు కాపు కృష్ణ

**శామ్, మే01(కెరటం ప్రతినిధి)**

మే 1న హైదరాబాద్ రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మేడే సందర్భంగా శ్రమశక్తి అవార్డులను అందజేయడం జరిగింది. సుదీర్ఘ సేవలను కార్మికులకు అందించి, నిత్యం ప్రజలకు సింగరేణి ఉద్యోగులకు అందుబాటులో ఉండే నిరాడంబరుడు ఆపద వస్తే ఏ సమయంలోనైనా నేనున్నానని స్పందించే నాయకుడు తెలంగాణ ఉద్యమకారుడు గత 20 సంవత్సరాల నుండి తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘంలో సేవలు అందిస్తున్న 11 కమిటీ సభ్యులు కాపుకృష్ణ కి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి మేడే దినోత్సవం నాడు శ్రమశక్తి అవార్డుతో కాపు కృష్ణను సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కారులుగా ఆనాటి నుండి ఇప్పటివరకు ఎంతో నమ్మకంతో యూనియన్లు ఎన్నో పదవులను పని చేస్తూ కార్మికుల నమ్మకాన్ని కాపాడుతున్న




నాకు మేడే సందర్భంగా నేను చేసిన సేవాను గుర్తించి శ్రమశక్తి అవార్డు తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి గారి చేతుల మీదుగా అందుకోవడం చాలా సంతోషంగా ఉందని కష్టానికి ఫలితం దక్కిందని ఈ శ్రమశక్తి అవార్డు అందుకోవడంతో నాకు మరింత బాధ్యతను పెంచినట్టైందని ఈ అవార్డు రావడానికి నాకు సహకరించి టీబీజీకేఏస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్కకు కొత్తగూడెం శాసన సభ్యులు వనమా వెంకటేశ్వరరావుకు టీబీజీకేఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రావు జనరల్ సెక్రెటరీ మిరియాల రాజిరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ కింగర్ల మల్లయ్యలకు నాతోటి యూనియన్ నాయకులకు కార్యకర్తలకు టిఆర్ఎస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కార్మికుల కు కృతజ్ఞతల్ను తెలియజేస్తూ టీబీజీకేఎస్ కార్మిక సంఘం బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అధినాయకత్వం ఏ పని అప్పచెప్పిన శిరసా వహిస్తానని అందరిని కలుపుకొని పోతూ కార్మిక సంఘం యూనియన్ లోను బీఆర్ఎస్ పార్టీలోనూ నమ్మకంతో పనిచేస్తానని నాతోపాటు శ్రమశక్తి అవార్డు తీసుకొన్న ప్రతి ఒక్కరికీ శుభాకాంక్షలు తెలిపారు. నాతో పాటు హైదరాబాద్ వరకు నామీద అభిమానమ్ తో ప్రోగ్రాం కు వచ్చిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కదం తొక్కిన ఎర్రసైన్యం

- సిఐటియు ఆధ్వర్యంలో 10 కేంద్రాల్లో మే డే జెండా ఆవిష్కరణ
- చర్ల పురవీధుల కింద భారీ ప్రదర్శన
- ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటో భారీ ర్యాలీ
- మేడే పోరాట స్ఫూర్తితో మతోన్మాదం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటం
- కార్మిక వర్గం సమస్యల పరిష్కారానికి సిఐటియూ కృషి
- సీఐటియూ జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మచారి

**శామ్, మే01(కెరటం ప్రతినిధి)**

చర్ల మండల కేంద్రంలో ఎర్రసైన్యం కదం తొక్కింది. సిఐటియు ఆధ్వర్యంలో 10 కేంద్రాల్లో మే డే జెండా ఆవిష్కరణ చేశారు. చర్ల పురవీధుల కింద భారీ ప్రదర్శన, ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటో భారీ ర్యాలీ నిర్వహించారు. మేడే పోరాట స్ఫూర్తితో మతోన్మాదం ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా సిఐటియు సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి పేర్కొన్నారు 137 వ మే డే సందర్భంగా చర్ల మండలంలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో మేడే జెండా ఆవిష్కరణ అనంతరం భారీ ప్రదర్శన మరియు ఆటో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్లో సిఐటియు మండల నాయకులు శ్యామల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో బ్రహ్మచారి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడెల రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక వర్గం ఐక్యతకు పోరాటాలకు మేడే మార్గదర్శిగా నిలుస్తుందని పేర్కొన్నారు. బిజెపి విధానాలు కార్మిక వర్గం ఐక్యతను విచ్ఛిన్నం చేస్తున్నాయని విమర్శించారు. మేడే చరిత్రను భారతదేశ కార్మికుల పోరాట చరిత్రను బిజెపి వక్రీకరిస్తుందని విమర్శించారు. కార్మికుల పోరాడి సాధించుకున్న హక్కుల మీద దాడి చేయటాన్ని ఖండించారు. పని గంటల పెంపు లేబర్ కోడులు పని కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించకపోవడం తదితర చర్యల ద్వారా పెట్టుబడిదారులు పారిశ్రామికవేత్తలకు లాభాలు సమకూర్చి పెట్టే పనిలో కేంద్ర బిజెపి ప్రభుత్వం నిమగ్నమైందని సిఐటియు పేర్కొన్నది. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ద్వారా రాజ్యాంగం కల్పించిన సామాజిక న్యాయానికి ప్రభుత్వం తూట్లు పొడుస్తున్నది ప్రభుత్వ రంగం బలంగా ఉంటేనే దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటుందని సిఐటియు పేర్కొన్నది. బిజెపి పాలనలో ఆర్థిక అసమానతులతో పాటు సాంఘిక అసమానతలు పెరిగిపోయాయని సిఐటియు తెలిపింది. కార్మికులను ఆర్థిక రాజకీయ సామాజిక సాంస్కృతిక దోపిడీల నుండి విముక్తి చేయడమే సిఐటియు లక్ష్యమని జిల్లా అధ్యక్షులు బ్రహ్మచారి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వేతనాల పెంపు కోసం ఉద్యోగ భద్రత కోసం 15 రోజులుగా సమ్మె చేస్తున్న ఐకెపి వివో లను ప్రభుత్వం చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించాలని వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఆటో తదితర అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు డిమాండ్ చేసింది. మే డే పోరాట స్ఫూర్తితో కార్మిక వర్గం సమస్యల పరిష్కారం కోసం సిఐటియు కృషి చేస్తుందని పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో 10 కేంద్రాల్లో మే డే జెండా ఆవిష్కరణ నిర్వహించారు. చర్ల బస్టాండ్ సెంటర్ నుండి చర్ల పురవీధుల కింద భారీ ప్రదర్శన నిర్వహించారు. ఎర్రజెండా పాటలకు నృత్యాలు చేస్తే కార్మికులు కదం తొక్కారు. వందలాది ఆటోలు ఎర్రజెండాలతో అలంకరించి ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సిఐటియు అనుబంధ శ్రీ గణేష్ ఆటో డ్రైవర్స్ అండ్ ఓనర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆటో ర్యాలీ భారీగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కారం నరేష్ సిఐటియు మండల కమిటీ సభ్యులు, శ్రీ గణేష్ ఆటో యూనియన్ ప్రెసిడెంట్, శ్రీ బాలాజీ ఆటో యూనియన్ కార్యదర్శి సంపత్, ఐకెపి వివోఏ యూనియన్ అధ్యక్షురాలు ఇరుప అనురాధ, కార్యదర్శి మీనా, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షురాలు పాలెం నాగమణి, మిషన్ భగీరథ యూనియన్ కార్యదర్శి సోడి పృద్వి, మధ్యాహ్న భోజన కార్మికులు యూనియన్ నాయకురాలు శ్యామల, సమ్మక్క, సిఐటియు నాయకులు విజయలక్ష్మి, స్వరూప, నాగేంద్రమ్మ, రవి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు, మేజర్ గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్స్ నాగ హరి వర్మ, కెవిపిఎస్ మండల కార్యదర్శి మచ్చ రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి చంటి, మహిళా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఈ సమ్మక్క, తాటి నాగమణి, గిరిజన సంఘం నాయకులు వరలక్ష్మి, స్త్రీ కల, సిఐటియు నాయకులు విజయ్ సంజీవ్ పోతురాజు తదితరులు పాల్గొన్నారు.





# కార్మికులకు సన్మానం

## బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

**శామ్, మే01(కెరటం ప్రతినిధి)**

బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మే డే సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయం వద్ద భవన నిర్మాణ కార్మికులను బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డా.బీఆర్ అంబేద్కర్ కల్పించిన హక్కుల ఫలితంగా 14 గంటల పని సమయాన్ని 8 గంటలకు తగ్గించారని,స్త్రీ,పురుషులకు సమాన వేతనం హక్కును,శ్రామికులకు సెలవులు మంజూరు కొరకు,కార్మికులకు పీఎఫ్,ఈఎస్ఐ లాంటి సంక్షేమ హక్కుల్ని కల్పించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని అసలైన కార్మిక,కర్షక వర్గాల వారు రాజ్యాధికారం లోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అంబేద్కర్ స్ఫూర్తితో



ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో మాయావతి గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఒక్క సంతకంతో లక్షలాది మంది సపాయి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించారని గుర్తు చేశారు. బహుజనులకు న్యాయం జరగాలంటే అది బీఎస్పీ తోనే సాధ్యమని అందుకు డా.ఆర్.యస్.ప్రవీణ్ కుమార్ సారధ్యంలో తెలంగాణలో అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తంచేశారు. ఈసందర్భంగా కార్మికులు గంధం మల్లికార్జున రావు,మాదాసు ఓంకార్,పులి శ్రీనివాస్,మనోజ్ పాసి లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాయి, నిరంజన్ కుమార్, పాయం శారద, బండా సంజీవ్, తునికిపాటి బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.



## “శ్రామిక శక్తి అవార్డు” కార్యక్రమాన్ని విజయవంతం చేసిన

# ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

### డా. జియస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ కో ఆర్డినేటర్ మోదుగు. జోగారావు

**శామ్, మే01(కెరటం ప్రతినిధి)**



ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా డా.జి.యస్.ఆర్. చారిట బుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డా. గడల.శ్రీనివాసరావు కార్మికులను గుర్తించి వారిని చైతన్య పరచాలని మంచి మనస్సుతో డా.జి.యస్.అర్. చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కొత్తగూడం క్లబ్ లో ఏర్పాటు చేసిన “శ్రామిక శక్తి ఆవార్డు” కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ట్రస్ట్ కోఆర్డినేటర్ మోదుగు.జోగారావు కృతజ్ఞతలు తెలిపారు. తమ ఆహ్వానాన్ని అందుకుని అశేష జనవాహినిగా వచ్చి డా.గడల శ్రీనివాసరావు చేతుల మీదుగా “ఉత్తమ కార్మిక శక్తి ఆవార్డు, ప్రశంసా పత్రం, శాలువాతో” ఘనంగా సన్మానం పొందిన సింగరేణి కార్మికులు, కె.టి.పి.యస్.కార్మికులు ఆటో కార్మికులు, ఆర్.టి.సి. కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, బైక్ మెకానిక్ కార్మికులు, సఫాయ్ కార్మికులు, వడ్రంగి, ఎలక్ట్రీషియన్, కుమ్మరి, నాయి బ్రహ్మణ, ఇటుకబట్టి, అన్ని వర్గాల కార్మికలోకానికి సుమారు 210 మంది ఉత్తమ కార్మికులకు, కార్యక్రమానికి విచ్చేసిన జి. యస్.ఆర్. ట్రస్ట్ అభిమానులకు, శ్రేయోభిలాషులకూ, ట్రస్ట్ యువసేనకు, కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ట్రస్ట్ కోఆర్డినేటర్ మోదుగు.జోగారావు పేరుపేరున కృతజ్ఞతలు, అభినందనలు, మేడే శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ భరోసా సభ
# విజయవంతం చేయాలి

- ముఖ్యఅతిథిగా రానున్న బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బెహన్ జి కుమారి మాయావతి
- అసమానతల, అణచివేతల దొరల పాలన నుండి విముక్తికి సమరశంఖం
- బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా సభ ఏర్పాటు
- బహుజనుల రాజ్యంతోనే బ్రతుకులు మారుతాయి
- ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు బాదావత్ ప్రతాప్
- బీఎస్పీ తెలంగాణ భరోసా సభ గోడపత్రిక ఆవిష్కరణ



**శామ్, మే01(కెరటం ప్రతినిధి)**

ఈ నెల 7న నిర్వహించే తెలంగాణ భరోసా సభ విజయవంతం చేయాలని, ఈ సభకు ముఖ్యఅతిథిగా రానున్న బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బెహన్ జి కుమారి మాయావతి హాజరుకానున్నారని, అసమానతల, అణచివేతల దొరల పాలన నుండి విముక్తికి సమరశంఖం పూరిస్తామని, బహుజన రాజ్యాధికారమే లక్ష్యంగా సభ ఏర్పాటు చేస్తున్నామని, బహుజనుల రాజ్యంతోనే బ్రతుకులు మారుతాయని ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు బాదావత్ ప్రతాప్ అన్నారు. అసమానతల, అణచివేతల దొరల పాలన నుండి విముక్తి, బహుజన రాజ్యాధికారం కొరకు తెలంగాణ భరోసా సభ మే 7వ తారీఖున విద్యార్థి అమరుల ప్రాంగణం, సరూర్ నగర్ హైదరాబాదులో నిర్వహిస్తున్నారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బెహన్ జి కుమారి మాయావతి వస్తున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు కంపాటి నరేష్ ఆధ్వర్యంలో, ముఖ్య అతిథిగా బాదావత్ ప్రతాప్ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు చేతుల మీదుగా ఇల్లందు మండలం కొమరారం గ్రామపంచాయతీలో గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది బహుజనుల ఆత్మగౌరవ సభ అని అన్నారు. ఎస్టి, ఎస్సి ,బిసి మత మైనారిటీలు మరియు అగ్రవర్ణాలలోని పేదలు అందరూ బహుజనులే. బహుజనుల రాజ్యం వచ్చినప్పుడు మన బ్రతుకులు మారుతాయి అన్నారు. మండల ప్రజలు పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. రాబోయే రోజులు బహుజన రాజ్యం వచ్చి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చిప్పలపల్లి శ్రీనివాసరావు, బిఎస్పి పార్టీ ఇల్లందు మండల మరియు గ్రామ నాయకులు కంపాటి లాజర్, కుమ్మరి రాజు, తేలే కిరణ్, మధుబాబు,రామ్ ప్రసాద్, వాసు తదితరులు పాల్గొన్నారు.



**బయ్యారం మండల కేంద్రంలో..**

అసమానతల, అణచివేతల దొరల పాలన నుండి విముక్తి, బహుజన రాజ్యాధికారం కొరకు తెలంగాణ భరోసా సభ మే 7వ తారీఖున విద్యార్థి అమరుల ప్రాంగణం, సరూర్ నగర్ హైదరాబాదులో నిర్వహిస్తున్న సభను విజయవంతం చేయాలని బయ్యారం మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరిం చారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు బెహన్ జి కుమారి మాయావతి వస్తున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కొత్త వినయ్ బాబు ఆధ్వర్యంలో, ముఖ్య అతిథిగా బాదావత్ ప్రతాప్ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు చేతుల మీదుగా గోడ పత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది బహుజనుల ఆత్మగౌరవ సభ అని అన్నారు. ఎస్టి, ఎస్సి, బిసి మత మైనారిటీలు, అగ్రవర్ణాలలోని పేదలు అందరూ బహుజనులేనని, బహుజనుల రాజ్యం వచ్చినప్పుడు మన బ్రతుకులు మారుతాయి అన్నారు. మండల ప్రజలు పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. రాబోయే రోజులు బహుజన రాజ్యం వచ్చి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చిప్పలపల్లి శ్రీనివాసరావు, బిఎస్పి పార్టీ బయ్యారం మండల నాయకులు బచ్చలి సాయికుమార్, గునిగంటి నరేష్, ఎంఆర్‌పీఎస్ మండల నాయకులు నెమలి రఘు, మండల నాయకులు సాయి, కంపాటి నరేష్, రామ్ ప్రసాద్ వాసు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆటిజం అవగాహన నెల

**హైదరాబాద్, ఏప్రిల్ 2023 :**

ఆటిజం అవగాహన నెల సందర్భాన్ని పురస్కరించుకుని, ఏఎస్‌డితో బాధపడుతున్న పిల్లల తల్లిదండ్రుల కోసం అపోలో హాస్పిటల్స్, హైదరాబాద్‌కు చెందిన పీడియాట్రిషియన్, ఎర్లీ ఇంటర్వెన్షనిస్ట్, పీడియాట్రిక్ న్యూరాలజిస్ట్, సైకియాట్రిస్ట్, పీడియాట్రిక్ డెంటిస్ట్‌లతో కూడిన వైద్య నిపుణుల బృందం ఆటిజం అవేర్‌నెస్ ప్రోగ్రామ్ 2023ను ఈ రోజు నిర్వహించింది. అటిజంతో బాధపడే పిల్లలను తీర్చిదిద్దేటప్పుడు తల్లిదండ్రులకు ఎదురయ్యే వివిధ సవాళ్లను ఎదుర్కోవడంలో నిపుణులైన వైద్య బృందం విలువైన చిట్కాలను అందించింది. ప్రత్యేకమైన ఈ అవగాహన కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులకు వారి పిల్లలను ఇంటివద్ద సక్రమంగా పెంచడంలో అవసరమైన చిట్కాలను మరియు మార్గదర్శకాలను అందించింది. అపోలో హాస్పిటల్స్, హైదరాబాద్, మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్, డాక్టర్ రవీందర్ బాబు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వైద్య బృందంలో అపోలో హాస్పిటల్స్, డెవలప్‌మెంటల్ హెల్త్ క్లినిక్, హెచ్‌ఓడి, మరియు ఈ ప్రోగ్రామ్ ఆర్గనైజర్ మరియు మోడరేటర్ డాక్టర్ ఎ జగదీష్‌తో కలిపి డాక్టర్ పి.షర్మిల, డాక్టర్ భానుదీప్, డాక్టర్ కృష్ణ సాహితీ, డాక్టర్ మనీషాలు ఉన్నారు.






## పీపుల్స్ మార్చ్
## పాదయాత్రకు పోట్ల సంఘీభావం

**శామ్, మే01(కెరటం ప్రతినిధి)**

సీఎల్పీ నాయకుడు మల్లు భట్టి విక్రమార్క గారు గత 45 రోజులుగా అవిశ్రాంతంగా ఎండ వాన సైతం లెక్కచేయకుండా నిర్విరామంగా ఈ తెలంగాణ ప్రజలను మోసం చేసిన ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తప్పుడు విధానాలను తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలియజేయుటలో భాగంగా 46వ రోజు ఆలేరులో పాదయాత్ర నిర్వహిస్తున్న సీఎల్పీ నాయకుడు మల్లు భట్టి విక్రమార్కకి మాజీ ఎమ్మెల్సీ టీపీసీసీ ఉపాధ్యక్షులు పోట్ల నాగేశ్వరరావు సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ జేబీ శౌరి, రావూరి నాగేశ్వరరావు, జిల్లా ఎన్ఎస్‌యూఐ విద్యార్థి నాయకుడు అజ్మీర సురేష్ నాయక్, షేక్ షాను, రాచకొండ సాయి,మహేష్, విద్యార్థి యువజన సంఘాల నాయకులు వారి పాదయాత్రకు సంఘీభావం తెలిపారు.



## వైభవంగా సామూహిక వివాహాలు

**వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు**

**శామ్, మే01(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లి మండలం, హేమచంద్రాపురంలోని శ్రీ వల్మీక వెంకటేశ్వర స్వామి లక్ష్మీభూదేవి ఉభయనాంచారుల కళ్యాణంతో పాటుగా 120 జంటలకు సామూహిక వివాహాలు ఘనంగా జరిగాయి. ఒకే వేదికపై ఒకే ముహుర్తానికి 120 జంటలు ఒక్కటయ్యాయి. ఈ కార్యక్రమానికి టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు హాజరై వధూవరుల్ని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతు ఒకేసారి ఇన్ని వివాహాలు జరగడం అభినందనీయమన్నారు. ఈ వివాహ మహోత్సవాన్ని తిలకించేందుకు భారీ సెట్టింగ్ ఏర్పాట్లు చేసారు. భారీ పెళ్లి పందిరి ఏర్పాటు చేసి పెళ్లికి వచ్చిన బంధు మిత్రులందరికీ విందు భోజనం కూడా ఏర్పాటు చేశారు. అన్ని మతాలను గౌరవిస్తూ వారి సంప్రదాయాల ప్రకారం జరిపిస్తున్న ఈ సామూహిక వివాహాలకు క్రమంగా ఆదరణ పెరుగుతోంది. ఈ కార్యక్రమంలో సుజాతనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ మడిపల్లి.శ్రీనివాసులు మరియు బందువులు,మిత్రులు పాల్గొన్నారు.

